అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 23 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

ఎమ్మెల్యేవా..లేక రౌడీవా..

- అసెంబ్లీలో బాలకృష్ణ తీరుపై వైసిపి ఇన్‌చార్జ్ ఫైర్

మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపికవేణు

హిందూపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

గౌరవప్రదమైన చట్టసభల్లో హుందాగా వ్యవహరించాల్సింది పోయి మీసాలు తిప్పుతూ, తొడలు కొట్టడం లాంటివి బాలకృష్ణ చేయడం చూస్తుంటే ఎమ్మెల్యే వా లేక రౌడీవా అని వైసిపి హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీరును ఖండిస్తూ ఆమె మీడియాతో మాట్లాడారు. శుక్రవారం జరిగిన శాసనసభ సమావేశంలో బాలకృష్ణ విజిల్ వేస్తూ సభకు అడ్డు తగిలి వెకిలి చేష్టలకు పాల్పడ్డారని విమర్శించారు. తనని ఎన్నుకున్న ప్రజల సమస్యల పరిష్కారానికి ఏ రోజు కూడా శాసనసభలో మాట్లాడలేదని గుర్తు చేశారు. తన బావ స్కిల్ స్కాంలో పట్టుబడి జైలు పాలు అయితే ఆయన కోసం ఈ రోజు అసెంబ్లీకి వస్తున్నాడని ఎద్దేవా చేశారు. రెండుమార్లు హిందూపురం ఎమ్మెల్యేగా వున్న మీరు ఎన్ని రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగితే మీరు ఎన్ని రోజులు హాజరయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు అనుకున్నావా లేక సినిమా షూటింగ్‌లు అనుకుని మీకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే వైసిపిలో భయపడే వారు ఎవరూ లేరని స్పష్టం చేశారు. మీరు గతంలో తీసిన సినిమాల్లో డైలాగు మీకు వర్తిస్తుందని ఫ్లూటు జింక ముందు ఊదు..సింహం లాంటి జగనన్న ముందు కాదని అభివర్ణించారు. వరుస స్కాములతో పట్టుబడుతూ పీకల్లోతు అవినీతిలో చంద్రబాబు కూరుకపోగా టిడిపి నాయకులు నిరసన దీక్షలు, కూలి ఇచ్చి జనాన్ని ర్యాలీలకు తీసుకొస్తే మీ డ్రామాలను చూసి ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీని ముఖ్యంగా మిమ్మల్ని హిందూపురం ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

చంద్రబాబుకు మద్దుతుగా యాడికిలో రిలే దీక్ష

- విచారణలేకుండా చంద్రబాబు అరెస్టు చాలా అన్యాయంఃజేసీ దివాకర్‌రెడ్డి

- చంద్రబాబుకు బెయిల్ రానందుకు బాధలేదుః జేసీ ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న జేసీ దివాకర్‌రెడ్డి , మీడియాతో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి,సెప్టెంబరు22,ప్రభాతవార్తః

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు ఏమైనా నిధులు తిన్నాడా లేదా,,దుర్మార్గం చేశాడా లేదా అని విచారించకుండా మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం చాలా అన్యాయమని మాజీ మంత్రి, మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండల కేంద్రంలో స్థానిక తెదేపా నాయకులు చవ్వా గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మద్దతు ప్రకటించారు. చాలారోజుల తర్వాత జేసీ దివాకర్‌రెడ్డి కార్యకర్తల మధ్యకు రావడంతో కార్యకర్తల్లో కొద్దిపాటి ఉత్సాహం కనిపించింది. రాష్ట్రంలో నాలుగేళ్లుగా అరాచకపాలన సాగుతోందని జేసీ దివాకర్‌రెడ్డి విమర్శించారు. ప్రస్తుతం శాసనసభ జరుగుతున్న తీరు చాలా బాధాకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు బెయిల్ రానందుకు తనకేమీ బాధలేదని, కేసులన్నింటినీ కడిగేసుకొని బయటికి వస్తేనే ఆయనకు మంచిదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కష్టపడుతున్న చంద్రబాబును అరెస్టు చేయడానికి వందలాది మంది పోలీసులను కేటాయించిన పోలీసు ఉన్నతాధికారులు వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయడానికి పోలీసులు తక్కువగా ఉన్నారని ఎస్పీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మీ పిల్లల మిగతా 3 లో

ఈ కుట్రలు ఎన్నో రోజులు నిలువవు

మాజీ మంత్రి పరిటాల సునీత

మసీదులో ప్రార్థనల్లో మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని ఆయన నిజాయితీని నిరూపించుకుంటారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆయనపై మోపిన అక్రమ కేసులు అన్ని తొలగిపోయి నిజాయితీగా బయటికి రావాలని ఆకాంక్షిస్తూ అనంతపురం నగరంలోని అరవిందనగర్‌లో ఉన్న మసీదులో ఆమె ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టిడిపి నేతలు మైనార్టీ నాయకులతో కలిసి ఆమె ప్రత్యేక ప్రాంర్థనలు చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. ఎంత నిజాయితీగా ఉన్న వ్యక్తి అయినా కొన్ని సార్లు అపవాదులు ఎదు ర్కోవాల్సి వస్తుందని అయితే ఇప్పుడు చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టి ఆయన తప్పు చేసినట్లు నిరూపించే ప్రయత్నం చేస్తున్నార న్నారు. ఈ కుట్రలు ఎన్నో రోజులు నిలువవని ఆమె అభిప్రాయపడ్డారు. న్యాస్థానాల్లో తాత్కలికంగా ఆయనకు తీర్పులు అనుకూలంగా రాకపోవచ్చు కానీ అంతిమంగా మిగతా 3 లో

అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- జగనన్నకు చెబుదాం అర్జీలను గడువులోగా పరిష్కరించండి - అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, కాఫీవిత్‌క్లాఫ్‌మిత్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ఆత్మకూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

విధినిర్వాహణ, అభివృద్ధి, ప్రజాసంక్షేమం, సమస్యల పరిష్కారం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని శ్రీ కనకదాస్ కళ్యాణ మండపం నందు శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ నిర్వహించటంలో బాగమే ఇక్కడ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేస్తూ 64 అర్జీలు వచ్చాయన్నారు. జగనన్నకు చెబుదాం ద్వార ప్రజల నుండి వచ్చిన అర్జీలకు అధికారులు బాధ్యతగా గడువులోపు పరిష్కారం చూపించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు మండల కేంద్రంలో నిర్వహించిన కాఫీవిత్‌క్లాఫ్ మిత్ర కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ జననన్న ఆరోగ్య సురక్ష ద్వార పారిశుద్ధ్య కార్మికులను పరిరక్షించాలని తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌ను పారిశుద్ధ్య కార్మికులు ఘనంగా సన్మానించారు. తదనంతరం సచివాలయం, ఆధార్ స్పెషల్ క్యాంపెయిన్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సిబ్బందికి తగు సూచనలను అందజేశారు.

పంపనూరు సమీపంలోని హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను ఆర్డీఓ మధుసూదన్‌తో కలిసి పరిశీలిస్తూ గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లను చేయాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అనంతపుం ఆర్డీఓ మధుసూదన్, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, వెంకటేశ్వర్లు, డిపిఓ ప్రభాకర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ఇహషాన్‌బాషా, వివిధ శాఖల జిల్లా మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగన్నాటకానికి త్వరలోనే తెర

- బికె.పార్థసారథి - 10వ రోజు కొనసాగిన సామూహిక నిరాహార దీక్షలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న బికె.పార్థసారథి

పెనుకొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

జగన్నాటకానికి త్వరలోనే తెరపడుతుందని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి అన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 10వ రోజు బికె.పార్థసారథి ఆధ్వర్యంలో తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్, ఐటిడిపి కమిటీలతో సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. సామూహిక నిరాహార దీక్షలో జనసేన నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బికె మాట్లాడుతూ.. ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు టిడిపి అదరదు బెదరదన్నారు. సంక్షోభాలు తెలుగుదేశం పార్టీకి కొత్తేమీ కాదని వివరించారు. ఇబ్బందులను ఎదుర్కొనే మిగతా 3 లో

బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలి

- బ్యాంకర్లు, అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయాలి - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి రివ్యూ కమిటీ (డిఎల్‌ఆర్‌పి) సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లతో పరిశ్రమలు, వ్యవసాయ, డిఆర్‌డిఎ, మెప్మా, తదితర శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. ఆయా పథకాల కింద కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా లబ్దిదారులకు అవసరమైన సహకారం అందించి రుణాలు విరివిగా మంజూరు చేయాలన్నారు. స్టాండప్ ఇండియా, జగనన్న బడుగు వికాసం కింద విరివిగా ప్రచారం కల్పించాలని, ప్రతి మండలంలో క్యాంపెయిన్ చేపట్టాలని, బ్యాంకర్లతో మాట్లాడి వచ్చిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి వాటిని మానిటర్ చేసి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ముద్ర యోజన కింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో జూన్ నెలాఖరు వరకు 17,821 మంది అకౌంట్ దారులకు 233.98 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయగా, మరింత మంది లబ్దిదారులకు రుణాలు అందించేలా చూడాలని, ఇప్పటి వరకు రుణాలు అందించని బ్యాంకులు అర్హులైన వారికి మంజూరు చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి విద్యా రుణాలు కూడా ఇవ్వాలని, ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాదారులకు పంట రుణాలు, ఇతర రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. పిఎం జీవన్‌జ్యోతి బీమా యోజన, పిఎం సురక్ష బీమా యోజన కింద కేటాయించిన లక్ష్యాలను ఇప్పటికే పూర్తిగా చేరుకోగా పిఎం సురక్ష బీమా యోజన కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు బీమా కవరేజ్ చేయాలన్నారు. డిఆర్‌డిఎ, మెప్మా పరిధిలోని మహిళా సంఘాలతో నిర్వహించే సమావేశాల్లో ఈ విషయమై సభ్యులకు తెలియచేయాలని, ప్రత్యేక డ్రైవ్ పెట్టి అవగాహన కల్పించాలని, 20 రూపాయలు కట్టి బీమా పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళా సంఘాల సభ్యులకు వివరించాలని ఆదేశించారు. బ్యాంకర్లు వారి పరిధిలో సిఎస్‌ఆర్ యాక్టివిటీలను చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వాలంటీర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ కింద సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ ప్రాజెక్ట్ యాక్టివిటీలను మరింత పెంచాలన్నారు. జగనన్న తోడు పథకం కింద లబ్దిదారులకు రుణాలు మంజూరు, పంపిణీ వంద శాతం పూర్తి చేయాలన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్‌ఎల్‌ఎం) కింద భారత ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకం యూనిట్ల స్థాపన కోసం సబ్సిడీ పథకాన్ని ప్రారంభించిందని, పశువుల యూనిట్లను స్థాపించడంలో పెద్దసంఖ్యలో రైతులను ప్రోత్సహించడానికి బ్యాంకర్లు విరివిగా ఆర్థిక సహాయం చేయాలని, పాడి రైతులకు అవరమైన ప్రోత్సాహం అందించినందుకోసం విరివిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వీవర్స్ ముద్రా స్కీం కింద ఈ ఆర్థిక సంతవ్సరంలో బ్యాంకుల్లో 674 దరఖాస్తులు పెండింగ్ వున్నాయని, ఇప్పటి వరకు 138 దరఖాస్తులకు మాత్రమే సాంక్షన్‌లు మంజూరు చేశారని, త్వరితగతిన అర్హులైన వారికి మంజూరులు ఇచ్చి రుణాలు పంపిణీ చేయాలన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పిఎంఈజిపి) కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. హార్టికల్చర్ పరిధిలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పిఎంఎఫ్‌ఎంఈ) కింద కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా యూనిట్లు మంజూరు చేయాలన్నారు. సిసిఆర్‌పి కార్డుదారులకు కూడా రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు బ్యాంకర్లు సమన్వయం చేసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు సకాలంలో విరివిగా రుణాలు మంజూరు చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఎం ఎస్.అనిల్‌కుమార్, ఎల్‌డిఎం సత్యరాజ్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, పశుసంవర్థకశాఖ జెడి సుబ్రమణ్యం, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, జిల్లా పరిశ్రమల కేం ద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, ఫిషరీస్ డిడి శాంతి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు శ్రీకాంత్, లోకేష్, బాబు, నాయక్, అమర్‌నాథ్, తామేష్ సంపత్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హాజరైన అధికారులు

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపండి

-జిల్లా అధికారులు క్షేత్రస్థాయి కార్యక్రమాల్లో పాల్గొనాలి -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ , పశువైద్యశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

కొత్తచెరువు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కారంలో పూర్తి బాధ్యత అధికారులే తీసుకోవాలని, ప్రజల నుండి స్వీకరించే అర్జీ డిస్పోజబుల్‌కాకుండా క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులకు సూచి ంచారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని డిఆర్‌డిఎ వెలుగు భవనం నందు నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ (ఎఫ్‌ఎసి) కె.కార్తీక్, డిఆర్‌ఓ పి.కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఎంపిడిఓ బారాన్‌సాహెబ్, తహశీల్దార్ రామాంజనేయ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీలు పరిష్కారానికి నోచుకోని పక్షంలో ఆ విషయాన్ని అర్జీదారునికి తెలిపి, అవసరమైతే నేరుగా మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారం విషయంలో ఆయాశాఖల అధికారులు అలసత్వం ప్రదర్శించకూడదని, మండలస్థాయి అధికారులు అర్జీలను పెండింగ్ లేకుండా సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో స్పందన కార్యక్రమం నిర్వహించామని, ప్రస్తుతం స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. దీనిలో భాగంగా ప్రతి బుధ, శుక్రవారాల్లో జిలాలో ప్రణాళిక బద్ధంగా జరిగే మండలస్థాయి జగనన్నకు చెబుదాం స్పందన నేపథ్యంలో జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డిఆర్‌ఓ కొండయ్య మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో నాణ్యతతో అధికారులు పరిష్కరించాలని సూచించారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన సంచార జాతి కుటుంబాలు : కొత్తచెరువు మండల పరిధిలోని సంచార జాతి వలస కూలీలు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు మిగతా 3 లో

అంగరంగ వైభవంగా కదిరిలో వినాయక నిమజ్జన వేడుకలు

రథాన్ని లాగుతున్న మాజీ ఎమ్మెల్యేలు,గణేష్ ప్రతిమను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

కదిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో శుక్రవారం అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా భక్తాదులు వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్‌ఆవరణంలో కదిరి పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా కొలువైన విగ్రహాలన్ని అక్కడకి చేరుకున్నాయి. ఆనవాయితీగా ఖాద్రి నరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని పల్లకిని మాజీ ఎమ్మెల్యేలు ఎంఎస్.పార్థసారధి, కందికుంట వెంకట ప్రసాద్, బిజెపి నాయకులు ఉత్తమరెడ్డి, ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ గోపాల్ కృష్ణలు రథాన్ని ముందుకు లాగి నిమజ్జన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రథానికి మాజీ ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోలోగణేష్ మహారాజ్‌కి జై.. గణపతి బప్ప మోరియో అంటూ గణనాథున్ని స్మరించుకుంటూ భక్తులతో కలిసి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు కందికుంట, పార్థసారధిలు మాట్లాడుతూ.. శాంతి, మిగతా 3 లో

02ATP27_02ATP27.qxd 22-09-2023 PM 10:47 Page 1

చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఛేదించుకుని కడిగిన ముత్యంలా బయటికి వస్తారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం కేంద్రంలో వాల్మీకి సర్కిల్‌లో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకి తోడుగా ఒక నియంత పాలనపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార్ర దీక్ష టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, టిడిపి యువనేత ఉన్నం మారుతి చౌదరి, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన 9వ రోజు రిలే నిరాహార దీక్షకు ఉన్నం వరలక్ష్మి అధ్యక్షతన మహిళలు పెద్ద ఎత్తున హాజరై దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉన్నం మాట్లాడుతూ.. అక్రమ అరెస్టు, అక్రమ కేసును ప్రజల్లో విస్తృతంగా చర్చ పెట్టండి, ఎవరు ఎన్ని కుట్రలు చేసి అధినేత మచ్చులుఏని చంద్రుడుగా బయటకు వస్తారన్నారు. రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు చేసినా, అక్రమ కేసులు నుంచి కడిగిన ముత్యంలా మన అధినేత చంద్రబాబు బయటకు వస్తారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇసుక, మద్యంతో వచ్చే ఆదాయాన్ని వైసీపీ నాయకులు జోబిలలో వేసుకుంటూ, అప్పులు మాత్రం రాష్ట్ర ప్రజల నెత్తిపై రుద్దుతున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, శ్రీశైలం దేవస్థానంమాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్‌జి.శివశంకర్, రాష్ట్ర మాజీ లీడ్‌క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి లక్ష్మినారాయణ, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ సర్పంచులు గాజుల శ్రీరాములు, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డికె.రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ తిమ్మరాయుడు, మాజీ ఎంపిపి దండా వెంకటేషులు, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మాజీ కౌన్సిలర్ తిమ్మరాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భావి తరాలకు సైకో జగన్‌రెడ్డితో పొంచి ఉన్న ప్రమాదం

- ఉమామహేశ్వరనాయుడు

మాట్లాడుతున్న ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సైకో జగన్‌రెడ్డితో భావితరాలకు ప్రమాదం పొంచి ఉందని, అటువంటి సైకో జగన్‌రెడ్డిని భూస్థాపితం చేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్టీఆర్ భవన్ వద్ద బాబుకు మేలు సైతం రిలే నిరాహార దీక్షను 10వ రోజు ఉమా మహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్విరామంగా వివిధ రకాలుగా వినూత్న ప్రదర్శనలతో కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. మన రాష్ట్రం మన ప్రాంతం మన ఊరు బాగుండాలంటే సీఎంగా చంద్రబాబునాయుడుని చేయడమే మనందరి ధ్యేయమన్నారు. ఈ రోజు ఏ తప్పు చేయని టిడిపి అధినేత చంద్రబాబునాయుడిని రాజకీయ కక్షతో జైలుకు పంపించడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు విద్యార్థి నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఉమా

నివాళులు అర్పిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మున్సిపాలిటీలోని తెలుగు విద్యార్థి నాయకుడు గుండ్లపల్లి మనితేజ తండ్రి గుండ్లపల్లి భీమన్న అనారోగ్య కారణాల వల్ల మరణించగా ఆయన భౌతికకాయానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎండిఓ రామచంద్ర

బెలుగుప్ప, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని దుద్దుకుటగ్రామంలో శుక్రవారం రోజు ఆకస్మికంగా ఎండిఓ రామచంద్ర గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఇంటింటి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందని గ్రామ వాలెంటీర్లను, సచివాలయ సిబ్బందిని, ఆశావర్కర్లను అడిగి తెలుసుకున్నారు. జగన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంకు సంబంధించి ఆశావర్కర్లు ప్రతి ఇంటిలో ఉండే సభ్యులను పేర్లు నమోదు చేసుకుని వారికి వచ్చిన జబ్బులను నయం చేసేందుకు బిపి, షుగర్ లాంటివి చెక్ చేసి వారికి ఉచితంగామందులను పంపిణీ చేసి ఎక్కువగా ఉన్న జబ్బులకు ఆ గ్రామానికి సంబంధించిన సచివాలయంలో క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం పంచాయితీ కార్యదర్శి జగదీష్, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు తదితరలు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కొత్తచెరువు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని కొత్తచెరువు సచివాలయం-2 నందు ఉచిత వైద్య సిబిరం నిర్వహిస్తున్నట్లు ఎఎన్ఎం దేవి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పి.అరున్‌బాబు ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష క్రింద ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ అవకాశాని ్న సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

విగ్రహం ఏర్పాటుకు విరాళాలు

విరాళం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని మేళాపురం ధనరోడ్డులో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేయనున్న శ్రీఆంజనేయస్వామి ఏకలశిలా రాతి విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం పలువురు దాతలు విరాళాలు అందచేశారు. ఈ సందర్భంగా బెంగుళూరులో స్థిరపడిన హిందూపురం పట్టణవాసి అమర్‌నాథ్ లక్ష రూపాయలు, జెసిబి వెంకటశివారెడ్డి 50 వేల రూపాయలు, పరిగి సత్యనారాయణ 50 బస్తాల సిమెంట్, దంతవైద్యుడు శ్రీనివాసులు 15 వేల రూపాయలు, రాజేంద్రప్రసాద్ టింబర్‌డిపో యజమాని రాజు 5116 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

తహశీల్దార్ స్వర్ణలత

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

హిందూపురం మండల తహశీల్దార్‌గా స్వర్ణలత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ హసీనా సుల్తానా బదిలీ కావడంతో నూతన తహశీల్దార్‌గా పెనుకొండ నుండి హిందూపురంకు బదిలీ అయిన తహశీల్దార్ స్వర్ణలత ఆ స్థానంలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ స్వర్ణలతకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలో పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం గణపతి నిమజ్జనం సందర్భంగా ముందు జాగ్రత్తల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తొలగించడం జరుగుతుందని ప్రజలు ఇందుకు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భూపతి తెలిపారు.

జగనన్న లేఅవుట్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

లేపాక్షి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని కొండూరు గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి దాదాపు 2 లక్షల రూపాయల విలువైన కాపర్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు విద్యుత్ శాఖ ఎఇ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల కొండూరులో జగనన్న లేఅవుట్‌లో నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అయితే గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులో వున్న కాపర్‌వైరును దొంగలించడం జరిగిందన్నారు. ఈ విషయంపై లేపాక్షి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎఇ తెలిపారు.

ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్

గడపగడప నిధులతో తాగునీటి కష్టాలకు శాస్వత పరిష్కారం

భూమి పూజ చేస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త,

మండలంలోని నంజాపురం గ్రామంలో ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు గడపగడపకు వైసీపి కార్యక్రమంద్వారా గ్రామాభివృద్ధికి 20 లక్షల నిధులను కేటాయించిన వైసీపి ప్రభుత్వం అనిధులను మంత్రి ఉషాశ్రీచరణ్ ఆశీస్సులతో శుక్రవారం రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,జిన్నామల్లికార్జున.డీలర్ తిమ్మారెడ్డి తదితరులు కార్యకర్తలతో కలిసి పైప్‌లైన్ చేయుకార్యక్రమంకు శ్రీకారంచుడుతూ జేసీబితో పైప్‌లైన్ పనులకు భూమిపూజ చేసిన నాయకులు

దేవాలయానికి మైకుసెట్ వితరణ

చిలమత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పంచాయతీ సమీపంలోని పెక్కలచెరువు దగ్గర ఏడుగురు అక్కమ్మ దేవతల నూతన ఆలయంలో ఏడుగురు అక్కమ్మదేవతల విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని చిలమత్తూరు మండల పంచాయతీ చిన్నన్నపల్లి గ్రామస్తులైన రమేష్‌రెడ్డి తండ్రి భయపరెడ్డి కుటుంబసభ్యుల సహకారంతో దేవాలయానికి మైకుసెట్‌ను దేవాలయం కమిటీ సభ్యుడు సత్యమయ్య, ముదన్న, ఎంపిటిసి భర్త హరీష్‌కుమార్, వాల్మీకి నరేష్‌లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు హరీష్, చౌడప్ప, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైకుసెట్ అందచేస్తున్న దృశ్యం

ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం) , సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా, శిశుసంక్షేమ, సాధికారత అధికారిణి ఎస్.లక్ష్మికుఆమరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు ఆమె ప్రకటన ద్వారా తెలియజేస్తూ జిల్లాపరిధిలోని 11 ఐసిడిఎస్ ప్రాజెక్టుల యందు ఖాళీగా ఉన్న అంగన్ వాడీ కార్యకర్తలు-5, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు-5, సహాయకుల -55 పోస్టులకు గాను అర్హులైన అభ్యర్థుల నుండి ఈ నెల 21వ తేది నుండి 29వ తేది సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందన్నారు. గడువు దాటి తరువాత ఎట్టిపరిస్థితుల్లో దరఖాస్తు స్వీకరించబడని, ఈ ఉద్యోగాలకు 10వ తరగతి ఉత్తీర్ణులై స్థానికులై ఉండాలని, జులై 1వ తేది 2023నాటికి 21 సంవత్సరాల పూర్తయి 35 సంవత్సరాలలోపు ఉండాలని, ఎస్‌సి, ఎస్‌టిలకైతే 21 సంవత్సరాలు నిండిన వారు లేని యెడల 18 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అర్హులన్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్‌సి, ఎస్‌టి హ్యాబిటేషన్‌లో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు మాత్రమే అర్హులని ఆమె తెలియజేశారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు హేయమైన చర్య

- మడకశిర తేదేపా ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి

రిలే నిరాహార దీక్షలో ప్రసంగిస్తున్న గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మడకశిర తేదేపా ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు మచ్చలేని నాయకుడని, రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమించిన వ్యక్తి అని ఆయనను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. తెలుగుదేశం పార్టీకిప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక రాష్ట్రప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తోందని, ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, మాజీ అర్‌డబ్ల్యూఎస్ ఎఈ మల్లికార్జున, లాయర్ శివకుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, డాక్టర్‌సెల్ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమూర్తి, జనసేన నాయకులు ఆనంద్‌కృష్ణ, మంజునాథ్, తేదేపా మండల మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్, దుర్గేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లక్ష్మినరసప్ప, భీమరాజు, మాజీఎంపిటిసిలు కృష్ణప్ప, రాజేంద్ర, భోజరాజు, నజీర్, వెంకటేష్, బూదిపల్లి జయరామప్ప, బాదిపల్లెప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరామప , ఐటిడిపి అధ్యక్షులు కాంతరాజు, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్; రవిస్వామి, గిరి తిమ్మప్ప, గిరీస్, వెంకటరమణ, మాస్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి వీర నరేష్

పంట నమోదును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి వీర నరేష్

గుడిబండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని తాళ్లకెర, మోరుబాగలు, గణేమోరుబాగలు రైతు భరోసా కేంద్రం పరిధిలో వ్యవసాయ అధికారులు ఖరీఫ్- 2023 పంట నమోదు చేసినటువంటి పంటలను సూపర్‌వైజర్ చెక్‌లో భాగంగా వ్యవసాయ అధికారి వీర నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ 2023కు సంబంధించిన పంట నమోదు కార్యక్రమాన్ని సెప్టెంబర్ 26వ తేదిలోపు పూర్తి చేయాలని ఖరీఫ్-2023కు సంబంధించిన పంట నమోదు కార్యక్రమాన్ని సెప్టెంబర్ 26వ తేదిలోపు పూర్తి చేయాలని రైతు భరోసా కేంద్రం అధికారులకు ఆదేశజంచారు. మిగిలిన రైతులు ఎవరైనా పంట నమోదు చేసుకోకుండా మిగిలిన వారు ఈ నెల 30వ తేదిలోపు రైతు భరోసా కేంద్రం అధికారి వద్ద పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, రైతు భరోసా కేంద్రం అధికారులు రుహీన, నరసింహమూర్తి, విద్య, విఆర్‌ఏలు రైతులు పాల్గొన్నారు.

రద్దైన బస్సులను పునరుద్ధరించండి

- జిల్లా కేంద్రానికి బస్సు నడపరా..?

అగళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అగళి మండలానికి వస్తున్న బస్సు సర్వీసులను రద్దు చేసిన వాటిని పునరుద్ధరించడంతోపాటు అగళి నుంచి జిల్లా కేంద్రం పుట్టపర్తికి ఆర్టిసి బస్సు నడపాలని రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ జిల్లా రైతు సంఘం మెంబర్, మాజీ సర్పంచు కల్లప్పలు డిమాండ్ చేశారు. హిందూపురం-శిర వయా అగళి ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగాఉంటే ఆ బస్సును శిరకు నడపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ బస్సును పునరుద్ధరించాలని కోరారు. అగళి-కళ్యాణదుర్గం, అగళి-రాయదుర్గం, అగళి-కదిరి, అగళి-పావగడ బస్సు సర్వీసులను రద్దు చేయడంతో హిందూపురం, పుట్టపర్తి లాంటి ప్రదేశ్యాలకు పనుల నిమిత్తం వెళ్లాలంటే రెండు మూడు బస్సులను మారాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 20 నుంచి 30 ఏళ్లు దాటిన బస్సులను కూడా ఉన్న ఒకటి రెండింటిని, డొక్కు బస్సులను తిప్పుతున్నారని, అరకొర వచ్చే బస్సులు కూడా డొక్కువని, పూర్తిగా పాతబడ్డాయని, అవి ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోతున్నాయని, కొత్తబస్సులను కొనరు,పాతవాటితోనే నెట్టుకొస్తున్నారని, కావున సంబంధత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రద్దైన సర్వీసులను పునరుద్ధరించడ తోపాటు ఈ ప్రాంతాలకు కొత్త బస్సులను నడపాలని వారు కోరారు.

ఘనంగా గణపతి నిమజ్జనం

అగళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఘనంగా గణపతి నిమజ్జనం కార్యక్రమాన్ని అగళి బోయ వీధి యువత శుక్రవారం నిర్వహించారు. అగళితోపాటు రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గణపతికి వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. గణపతి నిమజ్జనం సందర్భంగా భక్తులు రంగులు చల్లుకుంటూ నృత్యం చేస్తున్న దృశ్యం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

నిమజ్జనంకు గణనాతున్ని తీసుకెళ్తున్న దృశ్యం

ఇంటింటా వైద్య సేవలు

- మండల వ్యాప్తంగా పరిశీలన జరుపుతున్న డాక్టర్

వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

అగళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని చివాలయాల వారీగా వైద్య సిబ్బంది ఇంటింటా వైద్య పరీక్షలు చేస్తూ మందులను పంపిణీ చేస్తోంది. ఇరిగేపల్లి, తొనగనవల్లి, ఉల్లెకెర తదితర గ్రామాల్లో జరుగుతున్న ఇంటిం టి వైద్య సేవలను డా.శివానంద, సూపర్‌వైజర్ నరసారెడ్డి, ఎఎన్ఎం మంజుళ, సూపర్‌వైజర్ లక్ష్మిదేవి, ఆశావర్కర్లు ఇంటింటికీ వెళ్లి బిపి, షుగర్‌తోపాటు, రక్తనాణ్యతను పరిశీలించడంతోపాటు మలేరియా, డెంగ్యూలాంటి జ్వరాలు ఉన్న వారిని పరీక్షిస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకింద ఇంటింటా వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. గర్భవతులు, బాలింతలు, కిషోరబాలికలకు కూడా పరీక్షలు నిర్వహిస్తున్నామని దీనిని స్క్రీనింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటి వైద్య సేవలు పూర్తి అయిన తర్వాత 30న అగళి ఉన్నత పాఠశాలల ప్రత్యేకమైన వైద్య సేవలు అందిస్తామని, 3వ తేదిన ఇరిగేపల్లి సచివాలయం వద్ద వైద్య సేవలు అందించనున్నట్లు డాక్టర్ శివానంద, సుబ్బయ్య తెలిపారు.

నారా చంద్రబాబునాయుడు కోసం ప్రత్యేక పూజలు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎగువపల్లి నాని

పావగడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని త్వరలోనే విడుదల కావాలని ప్రార్థిస్తూ సమాజ సేవకుడు ఎగువపల్లి బత్తినేని నాని తన అనుచరులతో కలిసి నాగలమడకలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామికి 1101 టెంకాయలు కొట్టారు. అనంతరం పావగడ పట్టణంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రంగా వెలిసిన శ్రీశనీశ్వరస్వామికి 101 టెంకాయలు, కోటే ఆంజినేయస్వామికి 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో తిరుమణి గ్రామ పంచాయితీ అధ్యక్షుడు లోకేష్, పాలవల్లి గ్రామపంచాయితీ అధ్యక్షులు దినేష్, వల్లూరు గ్రామపంచాయితీ మాజీ అధ్యక్షులు చెన్నకేశవ, ముత్యాలు, పావగడ మున్సిపాలిటీ కౌన్సిలర్లు టెంకాయలు రవి, రాజేష్, అన్నదానపుర జయరాం, బొమ్మయ్య, మురళీ, నరేష్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

సోమందేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయ జాబితాలో జిల్లా ఉత్తమ ఉపాధ్యా యునిగా పాలప్పగారి కిష్టప్ప ఎంపిక కావడం జిల్లా కలెక్టర్ చేతులుమీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని స్నేహలత నగర్‌లో ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలలో తోటి ఉపాధ్యా యులు, రాజకీయ నాయకుల, ఆత్మీయ సమ్మేళన సన్మాన సభ శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. దుశ్శాలువాలు, పూలహారాలతో ఘనంగా సత్కరించారు. స్థానిక సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి, మాజీ సర్పంచు విశ్వనాథరెడ్డి, ఎంఈఓ ఆంజినేయులు నాయక్ ఆధ్వర్యంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, బాలబాలికలు, సన్మాన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కిష్టప్ప చేసిన సేవలను పలువు స్లాగించారు.ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కిష్టప్ప దంపతులకు సోమందేపల్లి టౌన్‌ప్రజలే కాకుండా మండలంలోని పలువురు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పలువురు అధికారులు, రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

వేర్వేరు సంఘటనలలో ఇద్దరు చిన్నారులు మృతి

- ఓ చిన్నారి మృతిపై పాఠశాల యాజమాన్యం, విధ్యాశాఖ అధికారుల వైఫల్యం - సదరు చిన్నారి మృతి పట్ల తల్లితండ్రులకు న్యాయం జరగాలి

- మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి కీర్తన చిత్రం.

నీటి సంప్‌లో పడి మృతి చెందిన చిన్నారి అశ్వినిప్రియ.

మృతి చెందిన కీర్తన (ఫైల్‌ఫోటో)

గుంతకల్లు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని రెండు ప్రాంతాలలో జరిగిన వేర్వేరు ప్రమాద సంఘటనలలో ఒకరు ఐదేళ్లు, మరొకరు రెండున్నర యేళ్లు గల ఇద్దరు చిన్నారులు శుక్రవారం మృత్యువాతకు గురైన సంఘటనలు చోటుచేసుకున్న తీరు అత్యంత విషాదకరం. ఒవైపు సదరు విధ్యాలయం యాజమాన్యం నిర్లక్ష్యం, మరోవైపు విధ్యాశాఖ అధికారుల విధులలో అవినీతిమయంకు తార్కాణంగా పాఠశాలలో తరగతి గదులు కేవలం బండలను నిలువుగా నిలబెట్టి రేకులతో ఏర్పాటు చేశారు. కాగా ఇరువురు చిన్నారులలో ఒకరు ఇంటిలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకుని విధ్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసిన ఆనం దంగా సంభరాలు సాగించిన దాదాపు రెండు గంటల వ్యవధిలో మృత్యు వాతకు గురైన సంఘటన చోటుచేసుకోవడం సదరు ప్రాంతంలో స్థానికుల హృదయాలను కలచివేసింది. ఇరువురి కుటుంబాలలోని ఓ ఇంట ఒక్కగా నొక్క కుమార్తె కాగా పుట్టినరోజు నాడే మృతి చెందిన స ంఘటన ఉండగా మరో ఇంట్లో ఏకైకసంతానంగా ఆడపిల్లపుట్టడంతో అల్లారుముద్దుగా పెంచుకుంటూ రెండున్నర యేళ్లలోపు మృత్యువాతకు గురికావడం ఆ ఇరువురి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిన వైనంపట్ల ఆయా ప్రాంతాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సదరు సంఘటనలలో భాగంగా స్థానికులు, తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు

03ATP22_03ATP22.qxd 22-09-2023 PM 11:03 Page 1

గ్యారెంటీ లేని పెన్షన్ స్కీమ్ మాకు వద్దు

- నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన

నంబులపూలకుంట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ బిల్లుకు వ్యతిరేఖంగా ఫ్యాప్టో పిలుపు మేరకు ఎస్‌టియు ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో స్థానిక శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సమయంలో అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రాష్ట్రంలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన మీరు ఇప్పుడు సిపిఎస్‌ను రద్దు చేయకుండా దాని స్థానంలో జిపిఎస్‌ను తీసుకురావడమంటే మాట తప్పడం కాదా...ఉద్యోగులను మోసం చేయడం కాదా అని అన్నారు. ఉధ్యోగ సంఘాలు అభిప్రాయాలు, సిపిఎస్ ఉధ్యోగి మనోభావాలు తెలుసుకోకుండా ఏకపక్షంగా మీరే ముసాయిదా తయారు చేసి, మీరే మంత్రివర్గ సమావేశంలో పెట్టి ఆమోదించి ఇప్పుడు అసెంబ్లీలో బిల్లు పెట్టేందుకు సంసిద్ధం కావడం అన్యా యమన్నారు. రాష్ట్రంలో 3.50 లక్షల మంది ఉధ్యోగులను రోడ్డున పడేసి, వారి భవిష్యత్తుకు గ్యారెంటీ లేని ఈ గ్యారెంటీ పెన్షన్ విధానాన్ని ఎస్‌టియు సంఘం పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జిల్లా గౌరవఅధ్యక్షులు రామాంజినేయులు యాదవ్, మురళి, రమణనాయక్‌లు మాట్లాడుతూ హామీ ఇవ్వని ఆరు రాష్ట్రాలు సిపిఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నా యని, హామీ ఇచ్చిన మీకు అడ్డంకులు ఏమొస్తున్నాయో అర్థం కాలేదని వాపోయారు. సిపిఎస్ ఉద్యోగులు తమ సర్వీసు మొత్తం దాచుకున్న డబ్బుతోనే పింఛన్‌ను ఇవ్వడం, దానికి ప్రభుత్వం గ్యారెంటీడ్ అని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణం జిపిఎస్ బిల్లును ఉపసంహరించుకొని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శిరీష, షఫీ, ముహీర్ అహ్మద్, రిజ్వానుల్లాఖాన్, వెంకటరమణారెడ్డి, సుదర్శన్, గోపాల్, రామ్మోహన్, లాలూ సాబ్, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

అంగరంగవైభవంగా వినాయకనిమజ్జనం

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో శుక్రవారం వినాయకనిమజ్జనం అంగరంగవైభవంగా జరిగింది. ఈ ఏడాది దాదాపు 250 వరకు విగ్రహాలను ఏర్పాటు చేశారు. యువకులు కేరింతలు కొడుతూ షెరీడ్రమ్స్, మంగళవాయిద్యాలు, బాణ సంచా నడుమ ఊరేగింపు సాగింది. ముందుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను వివిధ వాహనాల్లో ఊరేగింపుగా సిబి రోడ్డులోకి తీసుకొచ్చారు. అనంతరం ఊరేగింపుగా నిమజ్జనంకు తరలివెళ్లాయి. ఊరేగింపు తిలకించేందుకు వచ్చిన వారితో పట్టణం కిక్కిరిసిపోయింది. ఊరేగింపు సందర్భంగా వాహనాలను సిబి రోడ్డు మీదుగా కాకుండా పక్కకు మళ్లించారు. ఊరేగింపులో యువకులు నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. ముందుగా ఆయా విగ్రహాల నిర్వాహకులు ఊరేగింపుగా పట్టణ పోలీసు స్టేషన్ సర్కిల్‌కు చేరుకున్నాయి. అనంతరం సిబి రోడ్డు, అశోక్‌పిల్లర్ మీదుగా మెయిన్‌బజార్ గుండా గాంధీకట్ట వద్దకు చేరుకున్నాయి. అక్కడి నుండి ఆయా నిర్వాహకులు విగ్రహాలను నిమజ్జనంకు తీసుకెళ్లారు. ఊరేగిం పులో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా డిఎస్‌పి గంగ య్య ఆధ్వర్యంలో పట్టణ సిఐ హమీ ద్‌ఖాన్, ఎస్ఐ ధరణిబాబు, ఇతర సిఐలు, ఎస్ఐలు దాదాపు 250 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. చీమల వాగుపల్లి సమీపం లోని నీటి కుంటలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో పోలీసు అధికారులు ఊపిరిపీల్చు కున్నారు.

నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథులు

వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

జగనన్నకు మేము రుణపడి ఉన్నాం - జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం

తనకల్లు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సున్నపల్లివాండ్లపల్లి అగ్రహారం గ్రామ ప్రజలకు జగనన్న సురక్ష ద్వారా భూమి 12 సంవత్సరాల నుండి సర్వే నెంబర్ 2 నుండి 22 వరకు కలదు, సమస్యలు కారణంగా ఆ భూమిని ఎవరికీ పంపిణీ చేయలేకపోయారు. జగన్న సురక్ష ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాతమ్మ , భర్త చిన్నపరెడ్డి, ఎంపిటిసి మదర్‌రెడ్డిలు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి, అన్నమయ్య జిల్లా ఎమ్మెల్యే ద్వారకానాథ్‌ల దృష్టికి తీసుకుపోవడంతో వారు ఇద్దరూ కలిసి ఆ భూమి సమస్య పరిష్కరించి రీ సర్వే చేయించి దాదాపు 30 మంది రైతులకు 120 ఎకరాలు పంపిణీ చేశారు.

ఆ భూమి చిత్తూరు జిల్లా చెన్నప్పగారిపల్లి గ్రామా నికిచెందినది, అప్పుడు ఈ రైతులందరూ ఆ గ్రామంలోనే నివసిం చేవారు. పాపాగ్ని నది ఒడ్డున ఆ గ్రామం ఉండటంతో సిజి ప్రాజెక్టు నిండి ఏరు ప్రవాహం ఎక్కువ కావడంతో నీరు ఊర్లోకి చేరడంతో అక్కడ ఆ గ్రామం వదిలి తనకల్లు మండలం సున్నంపల్లివాండ్లపల్లి అగ్రహారం గ్రామాలకు రైతులు చేరుకొని ఒక్కడ కౌలు భూములను తీసుకొని పంటలు పెట్టుకొని జీవించేవారు. ఈ రోజు జగనన్న సురక్ష ద్వారా మా భూములు మాకు అందినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతో రుణపడి ఉన్నామని, అలాగే కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డికి, అన్నమయ్య జిల్లా ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డికి, తనకల్లు రెవెన్యూ సిబ్బం దికి, అన్నమయ్య జిల్లా రెవెన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతూ జగనన్న చిత్ర పటాని కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేమారెడ్డి, లక్ష్మీ నరసమ్మ, నారాయణమ్మ, ఎంపిటిసి హిమదర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, నాగభూషణ, గంగులమ్మ, శంకరమ్మ, వెంకట రమణారెడ్డి, శ్రీనివాసులు, కృష్ణమ్మ, వెంకటనర్సు, నారాయణ, శివారెడ్డి, చిన్నబీరప్ప, గోవిందు, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు

సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

పుట్లూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సమగ్ర శిక్షా (ఎంఇఒ కార్యాలయంలో) పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ముసాయిదా బిల్లులో సమ గ్ర శిక్షా, కెజి బివి ఉద్యోగులను చేర్చాలని, రెగ్యులర్, పెండింగ్ వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 25వతేదీన విజయ వాడలో ధర్నా చౌక్ వద్ద సత్యా గ్రహ దీక్ష, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సామూహిక సెలవులు పెట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఏపి సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో డిటిఇఒ అశ్వర్థ, ఎంఐఎస్ లక్ష్మీ, సిఆర్‌పిలు వీరయ్య, లాజరయ్య, నారాయణస్వామి, జయచంద్ర, ఐఇ ఆర్‌పి సుదర్శన్‌రెడ్డి, మెస్సెం జర్ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పక్కీరప్ప

ప్రమాదానికి కారణమైన టిప్పర్

తాడిపత్రి, సెప్టెంబరు 22,ప్రభాతవార్తః దిన కూలీతో కడుపు నింపుకునే ఓ కూలీ శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన యాడికి-రాయలచెరువు అడ్డరోడ్డులో చోటు చేసుకుంది. తూట్రాళ్లపల్లికి చెందిన 65 ఏళ్ల పక్కీరప్ప ఓ ఫ్యాక్టరీ వద్ద కాపలాదారునిగా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం రైల్వే గేటు వేసి ఉండటంతో రాయల చెరువు నుంచి అడ్డరోడ్డు మీదుగా పెద్దపేటకు వెళ్లి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురుగా వస్తున్న నల్ల మేకలపల్లికి చెందిన టిప్పర్ ఢీ కొనడంతో ఎడమకాలు పూర్తిగా వేరు పడింది. గమనించిన స్థానికులు అతన్ని 108 వాహనంలో అనంతపురానికి తరలించారు. అక్కడి ఓ కార్పోరేట్ ఆసుపత్రిలో పడకలు ఖాలీ లేక, రక్తం అందుబాటులో లేక మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు సదరు వాహనాన్ని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

సంక్షేమ వసతి గృహాలను వెంటనే ప్రారంభించాలి

కదిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ పరిధిలోని తనకల్లు మండలాల్లో నూతనంగా నిర్మించిన ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను వెంటనే ప్రారంభించాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు రాంప్రసాద్‌నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కదిరి ప్రాంతంలో ఎక్కువ గిరిజన విద్యార్థులు ఉండటంతో విద్యను అభ్యసిం చడానికి దూర ప్రాంతాలకు వెళ్లలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి హాస్టళ్లను పున:ప్రారంభించి కెజిబివి పాఠశాలల్లో మౌలిక వసతులు, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు రాంప్రసాద్‌నాయక్

వైఎస్సార్ భీమా తక్షణ సహాయం పంపిణీ

నల్లచెరువు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కుంట్లపల్లి వారిపల్లి గ్రామానికి చెందిన రఘునాథ్ అనారోగ్య కారణాలతో ఈ నెల 19న మృతి చెందడం జరిగింది. గ్రామ వాలంటీర్ చొరవతో వైఎస్సార్ భీమా చేయించుకున్నందున మృతుడికి వైఎస్సార్ భీమా పథకం వర్తించింది. ఈ పథకంలో భాగంగా మృతునికి తక్షణ సహాయంగా రూ. 10వేలు సర్పంచ్ పంఛరత్నమ్మ చేతులగా మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంఛాయతీ కార్యదర్శి వసుంధర, నూరుద్దీన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ అశ్వినీలు పాల్గొన్నారు.

వైఎస్సార్ భీమా తక్షణ సహాయం అందజేస్తున్న పంఛరత్నమ్మ

భక్తులకు తాగునీటి సౌకర్యం

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా హాజరైన భక్తుల సౌకర్యార్థం శుక్రవారం రుద్రశక్తి అర్బన్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తాగునీటిని ఏర్పాటు చేశారు. పట్టణంలోని హిమగిరి రెస్టారెంట్ వద్ద తాగునీటిని ఏర్పాటు చేసి భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థా పకులు భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, రంగప్ప సువర్ణ, పురందీశ్వ రాంరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సరోజమ్మ, శ్రీకాంత్‌రెడ్డి, రామ్మూర్తి, ఉదయ్, హరి, భార్గవ్, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నీరు పోస్తున్న దృశ్యం

నేడు ప్రజావేదిక

యల్లనూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఉపాధి పథకలో భాగంగా 2022-23 ఆర్థిక సంవత్సరం సామాజిక తనిఖీలో భాగంగా ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తప్పక హాజరు కావాలని తెలిపారు.

ఈ కుట్రలు ఎన్నో రోజులు నిలువవు

(మొదటి పేజీ తరువాయి) చంద్రబాబు అంటే ఏంటో కచ్చితంగా నిరూపించుకుంటారని సునీత అన్నారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు పెట్టి ఆయన తప్పు చేసినట్లు నిరూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కుట్రలు ఎన్నో రోజులు నిలువవని ఆమె అభిప్రాయ పడ్డారు. న్యాయస్థానాల్లో తాత్కాలికంగా ఆయనకు తీర్పులు అనుకూలంగా రాకపోవచ్చు కానీ అంతిమంగా చంద్రబాబు అంటే ఏంటో కచ్చితంగా నిరూపించుకుంటారని సునీత అన్నారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఇప్పటికైనా ప్రభుత్వం ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి సరైన గౌరవం కూడా ఇవ్వకుండా అరెస్టు చేయడమే కాకుండా ఆయనపై పదేపదే కేసులు పెడుతున్నారని ఇదంతా కుట్ర రాజకీయాలు కాక మరేంటని ఆమె ప్రశ్నించారు. సీఎం జగన్ తప్పు చేసి అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లారని ఆయనలాగే అందరిపై అవినీతి ముద్ర పడాలనే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు వీటన్నింటినీ దాటుకొని కడిగిన ముత్యంలో బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుని ఎంపిక

కదిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సత్యసాయిజిల్లా వైకాపా న్యాయవాది విభాగంలో లీగల్ సెల్ అధ్యక్షులుగా కదిరికి చెందిన న్యాయవాది ఉబ్బర ప్రసాద్‌రెడ్డిని ఎంపిక చేస్తూ రాష్ట్ర అధిష్టానం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. లీగల్ సెల్ నియా మకం పట్ల పలువురు వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రసాద్‌రెడ్డి సుదీర్ఘకాలంగా కదిరిలో న్యాయవాది వృత్తిని అవలంభిస్తూ వైఎస్ఆర్‌సిపి పురోభివృద్ధి కోసం విశేష కృషి చేశారు. ఇతని సేవలను గుర్తించి లీగల్ సెల్ అధ్యక్షునిగా ఎంపిక చేయడం పట్ల పలువురుప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకముంచి లీగల్ సెల్ జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డికి, జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ,మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రసాద్‌రెడ్డి

రేపు బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ కదిరికి రాక

కదిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 24న వజ్రఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్య శిభిరం కార్యక్రమా నికి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ విశిష్ట అతిథులుగా విచ్చేసు న్నట్లు వజ్రఫౌండేషన్ చైర్మన్ కె.వజ్రభాస్కర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 24వ తేది ఆదివారం మధ్యాహ్నం 3 గంట లకు శిభిరంలో పాల్గొంటారని, సాయంత్రం 5 గంటలకు 18 రకాల కుల వృత్తుల సభ్యులతో విస్వకర్మ యోజన పథకం గురించి సభ ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

వజ్రభాస్కర్‌రెడ్డి

ఎంఈఓ-2ల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని ఎంఈఓ-2ల సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓల సంఘం తాత్కాలిక జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లాప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం డీఈఓ ఆఫీస్ ఎడి కృష్ణయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంఈఓ-2లకు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ఎంఈఓ-2లకు జాబ్‌చార్ట్ కూడా కేటాయించాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుళ్లాయప్ప, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఏడికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు పెంచాలని వినతి

అమడగూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో గత 17 సంవ త్స రాలుగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధు లు నిర్వహిస్తున్న వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచి తమకు న్యాయం చేయాలని స్థానిక ఎంపి డిఒకు శుక్రవారం వినతి పత్రం అందచేశారు. ఫీల్డ్ అసిస్టెం ట్లు మాట్లాడుతూ ఈ ఉదోగ్యాన్ని నమ్ముకుని ఈ పథకం ముందంజలో వుం డటానికి కూలీలకు పనులు కల్పించడంలో పని రోజులు ఎక్కవ కల్పిం చడంతో దేశం మొదటి స్థానంలో వుందని మా కష్టాన్ని గమనించి ఎఫ్‌టిఈ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తగు న్యాయం చేయా లని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్ర మంలో శ్రావణలక్ష్మి, మల్లికార్జున, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, ఎస్. రమణ, ఆంజనేయులు, రామచంద్ర, గోవర్ధన్ నాయక్, లక్ష్మినారా యణ, శ్రీధర్‌రెడ్డి, గజేంద్ర, ముస్కిన్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

సర్వే త్వరితగతిన పూర్తి చేయండి

పుట్లూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎఎన్ఎంలు, వాలంటీర్లు సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ యోగానందరెడ్డి సూచించారు. మండ లంలోన అరకటవేముల సచివాలయం పరిధిలోని ఎ.కొండాపురం గ్రామంలో శుక్రవారం సర్వేను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

చంద్రబాబుకు మద్దుతుగా యాడికిలో రిలే దీక్ష

(మొదటి పేజీ తరువాయి)భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బయటికి వచ్చి నిరసన తెలపాల్సిన సందర్భం వచ్చిందని, ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకుంటున్న అధికారులు కూడా నాశనమై పోతారని ఆయన అన్నారు. తన కేసు, చంద్రబాబు కేసు రెండూ ఒకటేనని, అవి తమను ఏమీ చేయలేవని ఆయన తెలిపారు. ఈడీ తమను విచారణకు పిలిచి, ఆ తర్వాత తన భార్య ఫోన్‌కు వాయిదా వేసినట్లు సమాచారం ఇచ్చారని, ఇలాంటి వాటికి భయపడేది లేదని ఆయన అన్నారు. హిందూ పండుగలు జరుపుకోవడానికి పోలీసుల అనుమతి కావాలని నిబంధనలు పెట్టడం ఏమిటని, మన పండుగలు జరుపుకోవడానికి వాడి అనుమతి ఎందుకని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.'చంద్రబాబుకు తోడుగా మేము సైతం రిలే నిరాహార దీక్ష' పేరుతో యాడికిలోని చెన్నకేశవ స్వామి ఆలయం ముంగిట ఏర్పాటు చేసిన శిబిరానికి మండల పరిధిలోని మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

వేదికపై ఆసీనులైన మండల నాయకులు

మహిళానాయకులతో మాట్లాడుతున్న జేసీపీఆర్

జగన్నాటకానికి త్వరలోనే తెర

(మొదటి పేజీ తరువాయి)సత్తా తమ పార్టీ శ్రేణులకు ఉందని అన్నారు. మా నాయకుడు చంద్రబా బును అరెస్టు చేసి తాత్కాలికంగా రాక్షసానందం పొందొచ్చు త్వరలోనే తగిన మూల్యం చెల్లించక తప్పదు అని ఆయన వైసీపీ నాయకులను హెచ్చ రించారు. ప్రభుత్వ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని ప్రజలందరూ ఇప్పటికే నిర్ధారణకు వచ్చారన్నారు. వైసీపీ వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభావం తెలిసొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిమడుగు వెంకటరాముడు, రొద్దం నరసింహులు, చిన్నప్పయ్య, సుబ్బరత్నమ్మ, అనసూయమ్మ, జనసేన నాయకులు కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

హాజరైన టీడీపీ నేతలు

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపండి

(మొదటి పేజీ తరువాయి) ప్రతే ్యకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వద్దకు విచ్చేసిన వారు చాలా కాలంగా వివిధ కారణాలవల్ల తమకు ఆధార్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ ఇబ్బందులను గుర్తించి 54 కుటుంబాల వారికి ప్రత్యేకంగా ఆధార్ మంజూరు చేసేలా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల వారు ధన్యవాదాలు తెలియజేశారు. దీంతో కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభు త్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, తమ కుటుంబాలలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి విద్యాబుద్ధిలు అందించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పశువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

ఈ సందర్భంగా స్థానిక పశువైద్యశాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యగా పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు తదితర వాటికి ఎలాంటి చికిత్సలు అందిస్తున్నారు? వ్యాధుల నివారణ చర్యలు, తదితర విషయాలను ఆరా తీశారు. వైద్యశాలలో వ్యాక్సినేషన్ స్టాక్, కేసుల నమోదురిజిస్టర్, ల్యాబ్ పనితీరు పరిశీలించారు. రైతులకు లాభదాయకమైన పశుపోషణ పద్ధతులపై అవగాహన కల్పించాలని, సంక్రమిత వ్యాధుల నివారణ కొరకు ఆరోగ్య శాఖతో సమన్వయంతో పని చేయాలని పశువైద్య అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైశువైధ్యాధికారి డా.ఎన్.శుభదాస్, ఎడి డా.మల్లేష్‌గౌడ్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లు డా.కృష్ణచైతన్య, డా.జి.ఉదయ్ కుమార్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కదిరిలో వినాయక నిమజ్జన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి) సహనం, ఐక్య మత్యం మతసామరస్యానికి ప్రతీకగా గణేష్ మహరాజ్ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో జీవించాలని గణనాథున్ని వేడుకున్నారు. ఈ ఏడు కూడా సకాలంలో వర్షాలు కురిసి రైతులంతా సుభిక్షంగా ఉండాలని గణేషుని చల్లని దీవెనలను నియోజకవర్గప్రజలపై ఉండాలని కోరు కున్నారు. అనంతరం పట్టణవ ంతా కోలాహలం నడుమ గణేష్ నిమజ్జనానికి గణనాథున్ని ఊరేగిం చారు. అనంతరం బైపాస్ సమీపంలోని రామనాయుని కుంటలో గణేష్ ప్రతిమలను నిమజ్జనం గావించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో సిఐలు సూర్య నారాయణ, జి.వెంకటేశ్వర్లు, ఎస్ఐలు గట్టి బందోబస్తు నిర్వహిం చారు. ప్రతిమలు నిమ జ్జనం చేసే ప్రాంతంలో మున్సిపల్ అధికారులు లైటింగ్‌లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుచర్యలు తీసుకున్నారు.

నిమజ్జం చేస్తున్న దృశ్యం

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీసాయిరాం పాఠశాల విద్యార్థిని ఎంపిక

పెద్దపప్పూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

త్వరలో అనంతపురం జిల్లా స్థాయిలో జరగబోయే అండర్-14 కబడ్డీ పోటీలకు మండల

04ATP22_04ATP22.qxd 22-09-2023 PM 10:38 Page 1

మున్సిపల్ కార్మికులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి
- ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు, రాజేష్‌గౌడ్

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసిన ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, మున్సిపల్ క ఆర్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) దశలవారి ఆందోళనల్లో భాగంగా ఈ రోజు అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ప్రధాన ద్వారం మూసివేసి ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఈ ధర్నా వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారం వచ్చి 4 సంవత్సరాలు గడిచినా ఇంత వరకూ పట్టించుకోకపోవడం సరికాదన్నారు. 2014 కంటే మ ఉందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్ట్ క ఆర్మికులను పర్మినెంట్ చేస్తామని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా 10,400 మంది మాత్రమే పర్మినెంట్ అవుతారన్నారు. 35వేల మంది ఉన్న మున్సిపల్ కార్మికులకు మా త్రం ద్రోహం చేశారన్నారు. ఒక కుటుంబం జీవించాలంటే 26 వేలు అవసరం అని ప్రభుత్వ లె క్కలు చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం చాలీచాలని వేతనాలు ఇసు న్నారన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, నాగేంద్రబాబు, తిరుమలయ్య, శివకృష్ణ, నాగభూషణ, ఎర్రప్ప, ప్రసాద్, నాయుడు, ఆసేన్, దేవమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఇకి వినతిపత్రం అందజేస్తున్న ఎఐటియుసి నేతలు

సమస్యల పరిష్కారానికై 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
- విజయవంతం చేయాలని ఏపిటిఎఫ్ నేతల పిలుపు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. గతంలో ఎన్నడూ ఎదుర్కొనని విపత్కర పరిస్థితులను నేడు ఎదుర్కొంటుంది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు, ఆధునిక వినతులు, డిజిటల్ సాంకేతిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు భ్రమలు కల్పిస్తూనే, మరో పక్క విద్యా రంగపు పునా దులను డొల్ల బార్చి, విద్యను క్రమంగా ప్రభుత్వ బాధ్య తల నుంచి వదిలించుకుని, ప్రైవేటు రంగానికి విద్యను అప్పగించేందుకు వడివడిగా అడుగులు వేస్తుందని ఏపిటిఎఫ్ నేతలు పేర్కొన్నారు. వీటన్నింటిని పరిష్కరించడానికి ఈ నెల 30 పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాల యాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు నేతలు పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి, జులై 2023 నుంచి ఉపాధ్యాయ ఉద్యోగులకు ఐఆర్. ప్రకటించాలి, ఇంతవం´కు పెండింగ్‌లో ఉన్న మూడు డిఏల ను విడుదల చేయాలి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉపాధ్యాయుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు, వైఖరి మార్చుకోవాలి వంటి తదితర డిమాండ్లను చేశారు.

డిమాండ్లను విడుదల చేస్తున్న ఏపిటిఎఫ్ నేతలు

పరిటాల శ్రీరామ్ కుటుంబసభ్యులతో సంతోషంగా జీవించాలి
ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ టిడిపి యువనేత,ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు తెలిపారు. పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం ఎస్టీ మిత్రులు, నాయకులతో కలసి చౌడేశ్వరి దేవాలయం ప్రత్యేక పూజలు చేయించి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ టిడిపి యువనేత,ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను రెండు నియోజకవర్గాల టిడిపి నాయకులు కలిసి ఘనంగా నిర్వహిస్తుకోవడం చాలా సంతోషమంగా ఉందన్నారు. ఈ వేడుకలలో ఎస్టీ సెల్ తరుపున మేము పాల్గొనందకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పరిటాల కుటుంబం పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధిని ఆకాంక్షించే కుటుంబం అన్నారు. టిడిపి ఆవిర్భావించిన అప్పటి నుంచి నేటి వరకు పరిటాల కుటుంబం పేద ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ తప్పులను నిలదీస్తు పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ భవిష్యత్‌లో రాజకీయంగా బలమైనా శక్తిగా ఎదగాలన్నారు.పరిటాల శ్రీరామ్ సుఖ సంతోషాలతోను, నూరేళ్లు కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ ఎరుకల నాయకులు నారాయణ స్వామి,గంగాధర్, మారుతి, చిన్న నారాయణస్వామి, అనిల్, నాగేష్, ఎర్రి స్వామి, ప్రభాకర్, నరేంద్ర,తిరుపాల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేయిస్తున్న ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్ఐ క్రాంతికుమార్

పామిడి,

సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఎన్నికల సూపర్వైజర్ క్రాంతికుమార్ శుక్రవారం బిఎల్ఓలతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై గ్రామ పంచాయతీ ఈఓ, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. రాబోవు ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును విని యోగించుకోవటానికి పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయటానికి అన్నివిధాల సౌకర్యాలను కల్పించటానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్నటువంటి సౌకర్యా లు.. కల్పించాల్సిన సౌకర్యాలపై ఆరా తీసిన ఆయన ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఫోటోస్‌తో సహా నివేదికను ఉన్నతాధికారులకు పంపించటం జరుగుతుందన్నారు. పరిశీలన తరువాత పంపిన నివేదిక ఆదారంగా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతారని ఎన్నికల సూపర్వైజర్ క్రాంతికుమార్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిఎల్ఓలు పరంజ్యోతి, భాగ్యమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల సూపర్వైజర్ క్రాంతికుమార్.

ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ మీద ప్రత్యేక అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని శ్రీసాబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, అనంతపురం ఆధ్వర్యంలో ఇల్ ఎఫెక్ట్ ఆఫ్ ర్యాగింగ్, పెనాల్ ప్రొవిషన్స్ ఆఫ్ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ ఇన్ ఎడ్యుకేఉషన్ ఇన్‌స్ట్రక్షన్స్ మీద అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్‌రాజు అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తలుగా జి.దీన, ప్రి సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, చైర్మన్, పెర్మినెంట్ లాక్ ఆధాలత్, పివి అనుపమ, అడ్వకేట్, ఎండ్లూరి ప్రభాకర్, సైకియాట్రిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జి.దీన మాట్లా డుతూ.. ఏ రూపంలో అయినా ర్యాగింగ్ చేయడం చట్ట విరుద్ధమని, అలాగే ర్యాగింగ్ చేయమని ప్రోత్సహించడం కూడా నేరమేనని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులను ర్యాగింగ్ అనే భూతం నుంచి కాపా డి, ఆదర్శవంతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో తాను, తన తోటి అధ్యాపకులు కృషి చేస్తామని తెలిపారు. కళాశాల సెక్రెటరీ డా.కె.నిర్మలమ్మ, కరస్పాండెంట్ పిఎల్ఎన్ రెడ్డి తమ కళాశాలలో ఇటువంటి సదుస్సు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో అధ్యాపకులు బి.ఆరిఫ్‌బాషా, జి. రేష్మా, ఎం.మురళీ, బివిఎస్ఎన్ మహేష్, జి.హరికుమార్, విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు.

పంచాయితీలో దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు - కక్కలపల్లి గ్రామ సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయితీలో దోమల వ్యాప్తి చెందకుండా డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వాటీపైన స్ప్రే కార్యక్రమం నిర్వహించి దోమల నివారణకు తగు చర్యలు తీసుకొవడం జరుగుతుందని సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలో దోమల నివారణ కోసం డ్రైనేజీ కాలువల శుభ్రంను ఎప్పటికి అప్పుడు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదే శాల మేరకు శుక్రవారం పంచాయితీలో దోమల వ్యాప్తి పెరగకుండా డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించి వాటీ పైన స్ప్రే నిర్వహించి గ్రామ ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువులపై స్ప్రే చేయిస్తున్న సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య

పంచాయితీలో దోమలు వ్యాపించకుండా తగు చర్యలు
కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి, కార్యదర్శి సర్దార్‌వలి

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ పంచాయితీ లో దోమల వ్యాపించకుండా డ్రైనే జీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వాటీ పైన స్ప్రే కార్యక్రమం నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ బోనగిరి శోభ వరప్ర సాద్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలో దోమల నివారణ కోసం డ్రైనేజీ కాలువల శుభ్రంను ఎప్పటికి అప్పుడు చర్యలు తీసుకుంటు పంచాయితీలో దోమల వ్యాపించకుండా డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించి వాటీ పైన స్ప్రే నిర్వహించి గ్రామ ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలవలపై స్ప్రే చేయిస్తున్న దృశ్యం

నూతన ఏపిసికి శుభాకాంక్షలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

డీఈఓ నాగరాజు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్‌గా పూర్తి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ కె.విజయ్ ఏపిసిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 25వ తేది విజయవాడలో జరిగే సత్యగ్రహ దీక్షకు జిల్లా ఏస్ఏస్ఏ కాం ట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పార్ట్ టైం కెజిబివి ఉద్యోగులం దరూ సమస్యల పరి ష్కారం కొరకు విజయవాడకు వెళ్తున్నామని ముందస్తు నోటీసు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనోహర్, శ్రీదేవి, ప్రభావతి, లింగరాజు, లావణ్య, మణి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాక్షలు తెలియజేస్తున్న నాయకులు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకెళ్తాం
- గ్రామపంచాయతీ ఈఓ చంద్రశేఖర్

పామిడి,

సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే సుంకం, పన్నుల వసూళ్ళ విషయంతో ముం దుకెళ్తామని గ్రామపంచాయతీ ఈఓ చంద్రశేఖర్ పేర్కొన్నారు. పామిడి- కల్లూరు, పట్టణ ప్రాంతంలో ఆటోలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని అందువల్ల సుంకం చెల్లింపు నుండి మాకు మినహాయింపు ఇవ్వాలని ఆటోడ్రైవర్లు శుక్రవారం గ్రామ పంచాయతీ ఈఓ చంద్రశేఖర్‌ను కలిసి విన్నవించారు. ఇదివకెన్నడూ ఆటోలకు సుంకం చెల్లించలేదని అందువల్ల ప్రస్తుతం కూడా ఆటోలకు సుంకం చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వాలని ఆటోడ్రైవర్లు కోరారు. దీంతో స్పందించిన ఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ సుంకం వసూళ్ళలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ నిబంధనలకు అనుగుణంగానే ముం దుకెళ్తామని తెలియజేశారు. ఆటోల్లో ప్రయాణికులను తరలిస్తే సుంకం చెల్లించాల్సిన అవసరం లేదని లగేజీ తరలిస్తే మాత్రం తప్పకుండా ఒక ఆటో రోజుకు రూ. 10లు చెలించాల్సిందేనని తెలియజేటంతో అందుకు ఆటోడ్రైవర్లు సమ్మతించారు. ఈకార్యక్రమంలో ఆటోయూనియన్ నాయకులు, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లతో మాట్లాడుతన్న ఈఓ చంద్రశేఖర్

బచ్చన్ పాఠశాలలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రాంనగర్‌లోని బచ్చన్ పాఠశాలలో శుక్రవారం గణే ష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ దాదా గాంధీ, ప్రిన్సిపాల్ లక్ష్మి సరిత రెడ్డి హాజరై గణేష్ పూజలో పాల్గొన్నారు. విద్యార్థులు ఎంతో సంబరంగా పాల్గొని గణపతి బప్ప మోరి యా.. జై గణేశా.. జైజై గణేశ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాను, మాధవి, రేష్మ, ఫాతిమా, శ్రావణి, లీల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న బచ్చన్ పాఠశాల విద్యార్థులు

వర్షానికి కుప్ప కూలిన ఇల్లు

శింగనమల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆనందరావు పేట గ్రామంలో గురువారం రాత్రి కురి సిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన అప్పా నరసింహుడు ఇల్లు కూలి పోయింది. అయితే కుటుంబ సభ్యులకు ఎటువంటి ప్రాణాపాయం లేకుండా గాయాలు సైతం లేకుండా బయటపడటం సంతోషించ దగ్గ విషయం. అయితే ఈ సంఘ టనలో దాదాపు 1.50 లక్షలు విలువగల నిత్యావసర సరుకులు, వస్తు సామాగ్రి, బట్టలు పూ ర్తిగా నాశనమైనట్లు వారు తెలిపారు. అధికారులు కూలిన ఇంటిని పరిశీలించి తమకు తక్షణ సాయం అందించాలని వారు కోరారు.

వర్షానికి కూలిన ఇల్లు

వెళ్లిరావయ్యా మా బొజ్జగణపయ్య

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

గత ఐదు రోజులుగా సందడి గా సాగిన వినాయక ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. వెళ్లిరావయ్యా మా బొజ్జగణప య్య అంటూ పిల్ల పెద్ద అందరూ కలిసి గణపతి విగ్రహాలను నిమజ్జనానికి వేడుకగా తరలించారు. ప్రధానంగా సప్తగిరి సర్కి ల్‌లో శ్రీగణేష్ ఉత్సవ సమితి వారు ఏర్పాటు చేసిన విగ్రహానికి నగర మే యర్ మహమ్మద్‌వసీం సలీం అధ్యక్షతన జరిగిన నిమజ్జనం కార్యక్రమానికి జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్‌పి కెకె ఎన్ అన్బురాజన్, డిప్యూ టి మేయర్‌లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 1892 సంవ త్సరం బాలగంగాధర్‌తిలక్ ప్రారంభించిన వినాయక చవితి ఉత్సవాలను దేశ ప్రజలందరూ నిర్విఘ్నంగా ఆదరిస్తున్నారని అదే బాటలో అనంతపురం నగరానికి చెందిన వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు గత 41 సంవత్సరాలుగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా గణేష్ ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడమే కాక ఉత్సవ సమితి పేరిట అనేక సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తుండడం సంతోషక రమన్నారు. వార ం రోజులు నగర ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించారని నేడు జరిగే నిమజ్జ నంలో శాంతియుతంగా పాల్గొనాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ నిమజ్జన కార్య క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వేయి మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేశామని, ఐదు సబ్ డివిజన్లలో నిమజ్జనం చేసుకోవడానికి ఏర్పాట్లు చేశామన్నారు. నేడు 700 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయని ఆయన తెలిపారు. వినాయక ఉత్సవ సమితి ప్రత్యేకంగా తయారు చేసిన 15 కిలోల లడ్డును నగరానికి చెందిన రామేశ్వర్‌రెడ్డి అనే భక్తుడు 42 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు వినా యకుడి ఉత్సవంతో పాటు సాగుతూ తమ కళా ప్రదర్శన కొనసాగించారు. సప్తగిరి సర్కిల్, సుభాష్ రోడ్డు, క్లాక్‌టవర్, రైల్వేఫీడర్ రోడ్డు, పాతూరు మీదుగా అనంతపురం చెరువు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మినీ జలా శయంలో వినాయక నిమజ్జనం జరగనుంది.

మాట్లాడుతున్న నగర మేయర్ వసీంసలీం

వేలంలో లడ్డు దక్కించుకున్న రామేశ్వర్‌రెడ్డి

నిమజ్జనానికి బయలు దేరుతున్న గణపయ్యలు

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయి - ఆలం నరసానాయుడు

నార్పల రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరఒ´డ్డాయని రాష్ట్ర కార్యదర్శి, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, టిడిపి జిల్లా నాయకు లు ఆలం వెంకటనరసా నాయు డు అన్నారు. బాబు గారితో మే ము సైతం అంటూ చేపట్టిన రిలేనిరాహారదీక్షలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసును బనాయించి వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను, రౌడియిజాన్ని, ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్న చంద్రబాబునాయు డుపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కక్షసాధింపు చేస్తున్నాడన్నారు. ఇందుకు నిదర్శనం నీతి నిజాయితీకి నిలువెత్తు రూపమైన మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, జిల్లా కార్యదర్శి పిట్టు రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి రాఘవనాయుడు, తెలుగు యువత చంద్రబాబు, సర్పంచు వెంకటనారాయణమ్మ, మాజీ జెడ్‌పిటిసి జాఫర్, క్లస్టర్ ఇన్ చార్జ్‌లు పిఎల్ లక్ష్మినారాయణ, కుళ్లాయప్ప, బోరు నాగార్జున, పప్పూరు సత్తి, బండ్లపల్లి సాంబ, రామానాయుడు, రమేష్, రామ్మూర్తినాయుడు, సాలేహా, బాలనాగి నరేష్, మాజీ ఎంపిటిసి వేణు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, అనుబంధ సంస్థ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలం నరసానాయుడు

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి డిసిహెచ్ఎస్

శింగనమల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌ను గురువారం డిసిహెచ్ఎస్ డా.ఎస్.రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్‌భవ రెండో విడత యాప్‌ను తనిఖీ చేసి క్యాంపులో జరుగు తున్న వైద్య సేవలను గురి ంచి ఆరాతీశారు. మొదటి విడత క్యాం పు బాగా చేశారని, అలాగే ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు గర్భవతులకు, చిన్నపిల్లలకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు పొందుతున్న వారితో మాట్లాడి పరామర్శించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశమై డెలివరీలు మరిన్ని జరిగేలా చూడాలని, రాష్ట్రప్ర భుత్వం ప్రవేశ పెట్టిన పథకాలన్నీ పేదలకు అందేలా చూడాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రమణానాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిసిహెచ్ఎస్ ఎస్.రవికుమార్

కమ్యునిటీ హాల్ నిర్మాణ పనులు పరిపీలిస్తున్న రాప్తాడు ఎంపిపి

రాప్తాడు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఇటీవల బండమీదపల్లి గ్రామస్తులు తమ గ్రామానికి కమ్యునిటీ హాల్ కావాలని ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అడగగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కమ్యునిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించమని రాప్తాడు ఎంపిపి చిట్రతెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డిని ఆదేశించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం బండమీదపల్లి గ్రామంలో కమ్యునిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్ పనులను రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఉమా పక్కీరప్ప, ఎంపిటిసి కురుబ సూర్యనారాయణ, వైస్ఎఆర్‌సిపి నాయకులు మారక సుబ్బారెడ్డి, వరిమడుగు తిరుపాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ఏఈ ఓబులదాసు, వైఎస్ ఆర్‌సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

ఆదరణ సేవా సమాజ్ ట్రస్టుకు నిత్యవసర సరుకులు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం టౌన్ ఆజాద్ నగర్ వాస్తవ్యులు మధు మఠం-మంజుళమధు, వారి కుమారుడు చిరంజీవి మఠం కిషన్ నాలుగవ పుట్టిన రోజు వేడుక సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి పట్టణంలోని ఆజాద్ నగర్‌లో ఉన్నటువంటి ఆదరణ సేవాహౌస్‌కు నిత్యవసర సరుకు లను అందించడం జరిగింది. ఇటువంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన మధు మఠంకి ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తాడిమర్రి లాల్‌బాషా కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్

శిగనమల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఇటీవల ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్‌గా నియామకం పొంది న హెచ్ ప్రమీళ, శక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. వారితో కలిసి రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి పూల బొకేను అందించి తనను ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏపి నాటక చైర్‌పర్సన్ ప్రమీళ

చంద్రబాబు అవినీతిని కప్పిపుచ్చుడానికే కాలువ నిరాహార దీక్ష
- కాలువ దీక్ష సందర్భంగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించిన బెస్తకార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

అవినీతిలో అడ్డంగా దొరికి చంద్రబాబు ఈ రాష్ట్ర ఆస్తి అని వర్ణించడం సిగ్గుమాలిన చర్య, ఎంపిగా, ఎమ